సాక్షి చిత్తూరు

ఆదివారం । 13 । ఆగస్టు । 2023



తిరుచ్చిపై ప్రసన్నుడి అభయం

అప్పలాయగుంటలోని శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారు శనివారం తిరుచ్చిపై ఊరేగారు.

- 8లో



వరసిద్ధుని సేవలో సీఆర్‌డీఏ కమిషనర్

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని శనివారం విజయవాడ సీఆర్‌డీఏ కమిషనర్ దర్శించుకున్నారు.

- 8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	36	25
తిరుపతి	36	26
తిరుమల	32	22
గూడూరు	37	28
నగరి	37	27

న్యూస్‌రీల్

ఇంటింటిపై 'తిరంగా'



జాతీయ పతాకంతో మంత్రి రోజా

నగరి : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్‌ఘర్ తిరంగాలో భాగంగా ఈ నెల 13 నుంచి 3 రోజుల పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని మంత్రి ఆర్‌కే రోజా పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ దేశభక్తిని చాటేలా ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఇళ్లపై ఆవిష్కరించాలని కోరారు. అన్ని పోస్టాఫీసుల్లో జాతీయ జెండా లభిస్తుందని, ఆన్‌లైన్‌లో సైతం కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

రేపు పుంగనూరులో యాదవుల ఆత్మీయ సభ

పుంగనూరు: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం యాదవుల ఆత్మీయ సభ నిర్వహించనున్నట్లు పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పుంగనూరులో జరగనున్న సభకు ముఖ్యఅతిథులుగా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావుతోపాటు యాదవ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని యాదవులు సమావేశంలో పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.


కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ కార్యకర్తగా విశేష సేవలందించి, ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన వాసు(25) అనే యువకుడి కుటుంబానికి మంత్రి ఆర్‌కే రోజా అండగా నిలిచారు. వడమాలపేట మండలం టీసీ అగ్రహారం గ్రామానికి చెందిన వాసు కుటుంబాన్ని మంత్రి రోజా సోదరుడు, వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి శనివారం పరామర్శించారు. వాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసు భార్య సుబ్బలక్ష్మికి రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయులను కోల్పోయినప్పుడే ధైర్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. వైఎస్సార్‌సీపీ తరపున అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉపేంద్రరాజు, సచివాలయ కన్వీనర్ సురేష్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, నాయకులు శేఖర్, సుదీర్‌రెడ్డి, మునిబాబు, చంద్రారెడ్డి, రవిరెడ్డి, మంగిరెడ్డి, పుల్లయ్య, ఇరగారెడ్డి పాల్గొన్నారు.

కిక్కిరిసిన కాణిపాకం



కాణిపాకం(యాదమరి):కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే పెద్దసంఖ్యలో భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ఏర్పాట్లు చేశారు.

మేమేమి చేశాము పాపం?

బుడిబుడి అడుగులు వేస్తూ.. కేరింతలు కొడుతూ.. అందర్నీ దాటుకుంటూ.. ఒక్కో మెట్టూ ఎక్కుతున్న కుమార్తెను చూసి ఉప్పొంగిపోయారు. ఆ గోవిందుడిని స్మరిస్తూ.. ముందు వెళ్తున్న కుమార్తెను గమనిస్తూ.. ముందుకు సాగారు. ఇంతలో బాలిక హఠాత్తుగా అదృశ్యమవడంతో తల్లిదండ్రులు ఒకింత గందరగోళానికి లోనయ్యారు. ఎక్కడుందోనన్న ఆత్రుతతో చీకటిని చీల్చుకుంటూ వెతుకులాడడం ప్రారంభించారు. నిశీధిలో రెప్ప వాల్చకుండా ఎక్కడో ఒకచోట సురక్షితంగా ఉంటుందని ఎదురుచూశారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి. వన్యజంతువు దాడిలో చిన్నారి మృతిచెందిందని తెలిసి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. మా ఇంటి మహాలక్ష్మిని తీసుకెళ్లావా..దేవుడా! అంటూ గుండెలవిసేలా రోదించారు. అక్క ఎక్కడుందమ్మా..? అంటూ తమ్ముడు అడిగే మాటలకు ఆ తల్లి జవాబు చెప్పలేక కన్నీరు మున్నీరవుతూ విలపించడం అక్కడి వారిని కలిచివేసింది. ఈ విషాద ఘటన రుయా ఆస్పత్రి వద్ద శనివారం కనిపించింది.

- వన్యమృగం దాడిలో బాలిక మృతి!
- తిరుమల అలిపిరి నడక మార్గంలో ఘటన
- తల్లిదండ్రుల రోదనలతో దద్దరిల్లిన రుయా
- దాడి చేసింది చిరుతేనా?

సాక్షి, తిరుపతి/తిరుపతి తుడా: తిరుమల అలిపిరి నడక మార్గంలో శుక్రవారం రాత్రి ఘోరం చోటుచేసుకుంది. వన్యమృగం దాడిలో ఆరేళ్ల బాలిక మృతి చెందడం అందరినీ కలిచివేసింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, పోతిరెడ్డిపాళెంకు చెందిన దినేష్‌కుమార్, శశికళ కుమార్తె



రోదిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్) మృతురాలు లక్షిత ఫైల్

లక్షిత(6) శుక్రవారం సాయంత్రం అలిపిరి కాలిబాటలో కనిపించకుండా పోయింది. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, ఫారెస్ట్ సిబ్బంది జల్లెడ పట్టారు. శనివారం తెల్లవారుజాము నుంచి మరోమారు గాలింపు చేపట్టగా.. అలిపిరి నడకమార్గంలోని నరసింహస్వామి ఆలయానికి వంద నుంచి 200 మీటర్ల దూరంలో ఓ బండరాయిపై లక్షిత మృతదేహం లభ్యమైంది.

క్రూరం..ఘోరం

చిన్నారి లక్షితను వన్యజంతువు అతికిరాతకంగా హతమార్చినట్టు తెలుస్తోంది. మెడ, తల భాగాన్ని.. కుడి కాలు తొడ భాగంలోని కండను పూర్తిగా తినేయడంతో భయానకంగా మారింది. చిన్నారి మృతదేహాన్ని ఉదయం 7.55 గంటలకు తిరుపతి రుయా ఆస్పత్రి తీసుకొచ్చారు. 15 నిమిషాల పాటు డాక్టర్లు పరిశీలించి శవపరీక్ష కోసం మార్చురీకి తరలించారు. ఎస్వీ మెడికల్ కళాశాల ఫోరెన్సిక్ విభాగ వైద్యుల బృందం పోస్టుమార్టం నిర్వహించింది. ఉదయం 11.05 గంటలకు పోస్టుమార్టం పూర్తిచేసి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు టీటీడీ అంబులెన్స్ సిద్ధం చేసింది.

కొంప ముంచిన బెలూన్!

సీసీ ఫుటేజ్ పరిశీలించిన అధికారులు చిన్నారి హుందాగా.. వేగంగా ఆడుకుంటూ తల్లిదండ్రులకంటే ముందే మెట్లెక్కడం కనిపించింది. ఈ క్రమంలో ఆంజనేయ స్వామి విగ్రహం తర్వాత ఓ దుకాణం వద్ద బిస్కెట్ ప్యాకెట్‌ను కొనిచ్చారు. వాటిని తింటూ చిన్నారి ముందుకు సాగింది. నరసింహస్వామి ఆలయ సమీపంలో చిన్నారి కనిపించకుండా పోయింది. బెలూన్‌తో ఆడుకుంటున్న సమయంలో గాలికి ఆ బెలూన్ మెట్లమార్గం దాటి వెళ్లడం.. దానికోసం పరుగులు తీసేక్రమంలో ఆ పరిసర ప్రాంతాల్లో చెట్ల మాటున దాగి ఉన్న క్రూరమృగం పాపను ఎత్తుకెళ్లి ఉండొచ్చని భావిస్తున్నారు.

రుయాలో మిన్నంటిన ఆర్తనాదాలు



రుయా వార్డు నుంచి మార్చురీకి లక్షిత మృతదేహం

రుయా మార్చురీ వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చిన్నారి మృతదేహాన్ని చూసి భోరున విలపించారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న నా బిడ్డ దక్కకుండా పోయిందంటూ తల్లి శశికళ గుండెలు బాదుకుంటూ రోదించడం అక్కడి వారిని కంటతడి పెట్టించింది. చిన్నారి నానమ్మ మనుమరాలితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ దేవుడా..! ఇంత శిక్షవేశావేంటయా... అంటూ విలపించడం కలిచివేసింది. అక్క ఎక్కడమ్మా?..అంటూ తమ్ముడు లిఖిత్ అడుగుతుండడంతో తల్లి సమాధానం చెప్పలేక.. ఇంకెక్కడ అక్క నాయనా! దేవుడు తీసుకెళ్లి పోయాడురా అంటూ.. కన్నీరుమున్నీరైంది. మా ఇంటి మహాలక్ష్మి ఇక లేదన్న విషయాన్ని ఎలా జీర్ణించుకోవాలంటూ తల బాదుకుంటూ విలపించడం చూపరులను కంటతడి పెట్టించింది.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

సంఘటనా స్థలాన్ని ఎస్పీ పరమేశ్వరరెడ్డి పరిశీలించారు. బాలికను వన్యజంతువులు దారుణంగా చంపడం బాధాకరమన్నారు. భక్తులందరూ గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు.



అల్లాడిపోయావా తల్లీ..!

బొద్దుబొద్దుగా.. ముద్దులొలికే మాటలతో మురిపించావు. అందర్నీ పేరుపెట్టి పిలుస్తుంటే మా అమ్మవని పొంగిపోయాము. ఇంట్లోకి మహాలక్ష్మి వచ్చిందని సంబరపడ్డాము. వన్యమృగం రూపంలో మృత్యువు వస్తుందని ఊహించలేకపోయాము. నిన్ను గోళ్లతో గుచ్చుతుంటే ఎంత అల్లాడిపోయావో.. మెడపై పళ్లతో కొరుకుతుంటే ఎంత భయపడిపోయావో.. నిన్ను చూస్తుంటేనే మా కడుపు తరుక్కుపోతోంది' అంటూ కుటుంబ సభ్యులు రోదించడం అక్కడి వారి కళ్లు చెమర్చేలా చేసింది.

దాడి చేసింది చిరుతేనా?

వన్యజంతువు చిన్నారి శరీరాన్ని చిన్నాభిన్నం చేసింది. చూడడానికి వీలుకాని రీతిలో మృతదేహం పడిఉండడం.. చూస్తే చిరుతా..లేక ఎలుగుబంటా అనే విషయాన్ని అధికారులు నిర్ధారించలేకపోతున్నారు. మరికొందరు రేసుకుక్కల పనేనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాతే ఒక నిర్ణయానికి రాగలమని అధికారులు చెబుతున్నారు. అయితే చిరుతదాడేనని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది. ఘటన స్థలాన్ని సీసీఎఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ సతీష్‌కుమార్ పరిశీలించారు. దాడి చేసిన జంతువును బంధించేందుకు బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎలుగుబంటు అయితే మత్తుద్వారా బంధిస్తామని, చిరుత అయితే బోన్ ద్వారా బంధించనున్నట్లు వెల్లడించారు. జంతువుల కదలికలను గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తామన్నారు. ఏడో మైలురాయి నుంచి నరసింహస్వామి ఆలయం వరకు హైఅలర్ట్ జోన్‌గా ప్రకటించారు. ఘటనా స్థలాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పరిశీలించారు. చిన్నారి మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన

జనరంజకంగా జగనన్న పాలన



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పెనుమూరు(కార్వేటినగరం) : జనరంజకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. శనివారం మండలంలోని గుడ్యాణపల్లె, గుంటిపల్లె, గుంటి పల్లె ఏఏ డబ్ల్యూ గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగనన్న ఆదర్శపాలన అందిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంతా అవినీతిమయమని ఆరోపించారు. అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. జగనన్న పాలనలోనే జనం సుభిక్షంగా ఉన్నారని, అందుకే గడప గడపలో ఎమ్మెల్యేలు, మంత్రులకు నీరాజనం పడుతున్నారని చెప్పారుర. ఎన్నికలు రాకముందే చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ వంటి పగటి వేషగాళ్లు వస్తున్నారని, ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు హామీలు ఎన్నికల వరకు మాత్రమేనని, తర్వాత వాటిని గాలికి వదిలేస్తారని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు యశోదా రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాబుకు మానవత్వం లేదు

మంత్రి పెద్దిరెడ్డిపై కక్ష సాధించేందుకే చంద్రబాబు తన రౌడీలతో పోలీసులపై దాడి చేయించారని మండిపడ్డారు. ప్రశాంతమైన ప్రాంతంలో అరాచకాలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు మానవత్వం అనేదే లేదని, తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎవరినైనా బలి పెడతారని ఆరోపించారు. ఓ కానిస్టేబుల్‌కు కంటి చూపు పోగొట్టినా కనీసం సారీ కూడా చెప్పలేదని విమర్శించారు. మంత్రి పెద్దిరెడ్డి కాలి గోటికి కూడా చంద్రబాబు సరిపోడని స్పష్టం చేశారు.

క్రీడా ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు

నగరి : జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లు, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి.సురేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు కోసం దరఖాస్తుపై హెడ్ మాస్టర్, పీఈటీలు విద్యార్థుల స్పోర్ట్స్ గేమ్స్ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలపై కౌంటర్ సైన్ చేయాలని సూచించారు. అధిక స్కోర్ సాధించిన 5 పాఠశాలలను స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేస్తారని వెల్లడించారు. ఈ నెల 16 లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. 18న పరిశీలన, 20న అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు.

బాధ్యతగా గజరాజుల రక్షణ

పలమనేరు : గజరాజులను రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. శనివారం ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌండిన్య అటవీ ప్రాంతంలో ఏనుగులు ఎక్కువగా ఉన్నాయన్నారు. కొందరు అటవీ సమీప రైతులు పంటల రక్షణ కోసం కరెంట్ వైర్లను పెట్టి ఏనుగుల మృతికి కారణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ పరిసరాల్లో ఏనుగులకు ఇష్టమైన పంటలను పండించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శివన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, కన్వీనర్ బాలాజీ నాయుడు, చెంగారెడ్డి, రాజారెడ్డి, పాల్గొన్నారు.

'గజ' సంబరం!

రామకుప్పం ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా ననియాల ఎకో టూరిజం కేంద్రంలో శనివారం సంబరాలు నిర్వహించారు. కుప్పం అటవీ క్షేత్రాధికారి వైసీ రెడ్డి ఆధ్వర్యంలో గజరాజులు జయంత్, వినాయక్‌ను అందంగా అలంకరించారు. ఆత్మీయంగా వాటికి ఇష్టమైన ఆహారం అందించారు. వైసీ రెడ్డి మాట్లాడుతూ వన్యప్రాణుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీవైఆర్‌ఓలు కృష్ణప్రసాద్, పుల్లయ్య, ఎఫ్ఎస్ఓ బాబుప్రసాద్, బీట్ ఆఫీసర్లు సుబ్రమణ్యం, బాలు పాల్గొన్నారు.



ఏనుగుల దినోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ తదితరులు



ఎకో టూరిజం కేంద్రం వద్ద ఏనుగులతో అటవీశాఖ అధికారులు

ఉత్తమ ప్రతిభకు అవార్డులు

చిత్తూరు కలెక్టరేట్ : స్థానిక ఎస్వీ సెట్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఐఎస్‌టీఈ (ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) వారు కృష్ణా జిల్లాలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు అధ్యాపకులు అవార్డులను స్వీకరించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచినందుకు గాను అవార్డులను అందజేశారు. ఉత్తమ ప్రిన్సిపల్‌గా మోహన్‌బాబు, ఉత్తమ అధ్యాపకుడిగా దామోదర్ రెడ్డి, ఉత్తమ పరిశోధకుడిగా మహామణికి అవార్డులు దక్కాయి.



ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకుంటున్న మోహన్‌బాబు

విద్యుత్ చౌర్యంపై కేసులు

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లాలో శుక్రవారం 8 డివిజన్ల పరిధిలోని విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసినట్టు ఎస్ఈ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తిరుపతి ఆపరేషన్- 85, తిరుపతి రూరల్- 43, పుత్తూరు- 68, చిత్తూరు అర్బన్ -46, చిత్తూరు రూరల్- 50, మదనపల్లె -49, పీలేరు-22, పుంగనూరు-61 సర్వీసుల్లో చౌర్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. కేసులు నమోదు చేసి రూ.9.82 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డిని విమర్శిస్తే సహించం

తవణంపల్లె : జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తే సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని పత్రపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సొంత జిల్లాను పట్టించుకోని చంద్రబాబుకు మంత్రి పెద్దిరెడ్డి పేరెత్తే అర్హతే లేదన్నారు. ఓటమి భయంతోనే సీఎం జగనన్న, మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ నోటికొచ్చినట్లు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిపారు. గురుకువారి పల్లెలో మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో రూ.3 కోట్లు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. నేతలు జి.ప్రకాష్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, హరిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

తిరుచానూరు(చంద్రగిరి):తిరుచానూరు పంచాయతీ, చెన్నయ్యగుంట రెవెన్యూ పరిధిలోని సర్వే నం.213లో గల అగ్రి గోల్డ్ ప్లాట్లలోని నీటి కుంటలో గుర్తుతెలియని వ్యక్తి పడి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో ఎస్‌ఐ జగన్నాథరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీయించారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మృతుడికి సుమారు 45 ఏళ్లు ఉంటాయని, ఒంటిపై బూడిద రంగు ప్యాంటు ఉన్నాయని ఎస్‌ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 94407 96755, 99595 04860 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రాజనాల బండ మహిమ!

• చోరీ అయిన నగలు లభ్యం

చౌడేపల్లె : సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ వీరాంజనేయస్వామి మహిమ మరోమారు రుజువైందని భక్తులు వెల్లడించారు. స్వామి కృపతోనే చోరీ కాబడిన నగలు, నగదు లభ్యమయ్యాయని బాధితురాలు అంజమ్మ తెలిపింది. శనివారం రాజనాల బండకు చేరుకొని స్వామివారి పాధల చెంత నగలు, నగదును పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె కథనం మేరకు.. పుంగనూరు పట్టణం ఎన్‌ఎస్‌పేటకు చెందిన అంజమ్మ నివాసంలో జూలై 25వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బీరువాలోని 250 గ్రాముల బంగారు నగలు, రూ.1.50 లక్షల నగదును అపహరించారు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈక్రమంలో పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించింది. వీధిలోని వారితో రాజనాల బండలో ప్రమాణం చేయించాలని తీర్మానం చేయించింది. శనివారం ప్రమాణానికి బయలుదేరాల్సి ఉండగా ఇంటి ముందు చోరీకి గురైన సొత్తు పడి ఉంది. దీంతో బాధితురాలు సంతోషంగా కుటుంబీకులతో కలిసి రాజనాల బండకు చేరుకుని పూజలు చేయించింది.


నగలు, నగదును అందుకుంటున్న అంజమ్మ


చోరీకి గురైన సొత్తు

హత్య కేసులో నిందితుడి అరెస్ట్


నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

పూతలపట్టు: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నాగిరెడ్డిపల్లికి చెందిన గంగయ్యనాయుడు(70)ను అదే గ్రామానికి చెందిన సురేష్ నాయుడు(32) చెప్పుతో కొట్టాడు. దీంతో గంగయ్యనాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం నిందితుడు సురేష్‌నాయుడు ఆరెస్టు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, చిత్తూరు జిల్లా

టెండరు ప్రకటన

ఆహార ధాన్యములు మరియు ఇతర నిత్యావసర వస్తువులు రవాణా నిమిత్తం స్టేజ్-2 రవాణా కాంట్రాక్టర్ నియామకము కొరకు

నెం.PDS.Movt.FG.5(2)/CTR/2023-25 తేది: 11.08.2023

ఆహార ధాన్యములు ఇతర నిత్యావసర వస్తువులు, మధ్యాహ్న భోజన పథకము మరియు ఐ.సి.డి.ఎస్. ... 2023-25 సంవత్సరంనకు (నియామకము తేది నుండి 31.03.2025) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వారు చిత్తూరు జిల్లాలోని 7 మండల స్టాక్ పాయింట్లకు 1) పూతలపట్టు, 2) నగరి, 3) గంగాధరనెల్లూరు, 4) కార్వేటినగరం, 5) సదుం, 6) శాంతిపురం, 7) కుప్పం. స్టేజి-2 రవాణా కాంట్రాక్టరులను నియమించుటకు గాను ఆసక్తిగల అభ్యర్థుల /అసోసియేషన్లు / భాగస్వామ్య సంస్థల నుండి సీల్డు టెండర్లను కోరడమైనది. ధరావత్తు సొమ్ము ఈ క్రింద విధముగా నుండును.

క్రమ సంఖ్య	నెలవారి కేటాయింపు మెట్రిక్ టన్నులలో	టెండరు నందు పాల్గొనుటకు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.	టెండరు పొందిన తరువాత చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ రూ.
1.	Upto 500 Mts	50,000/-	3,25,000/-
2.	501 and 800 Mts	75,000/-	4,00,000/-
3.	800 Mts above	1,00,000/-	6,00,000/-

... కార్యాలయ పనివేళల్లో డిస్ట్రిక్ట్ మేనేజరు, APSCSCL, చిత్తూరు వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో రూ.7,500/-లు చెల్లించి డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్యాలయము, APSCSCL, చిత్తూరు నుండి టెండరు డాక్యుమెంట్ ... టెండరు ఫారాన్ని (బదిలీ చేయబడదు) పొందవచ్చును.

➡ ఒక్కో MLS పాయింట్ కొరకు వేర్వేరు టెండర్లను దాఖలు చేయవలెను.

టెండరు అమ్మకం	టెండరు దాఖలుకు ఆఖరి తేది	టెండరు తెరుచు తేది
14.08.2023 నుండి 21.08.2023 ఉదయం 11.00 గం.ల వరకు	21.08.2023 మధ్యాహ్నం 1.00 గం. వరకు	21.08.2023 మధ్యాహ్నం 3.00 గం.లు

టెండర్లు జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు వారి సమక్షములో టెండరు కమిటీ ద్వారా తెరువబడును. ఏ కారణం చేతనైనను టెండర్లు తెరుచు తేది సెలవు దినంగా ప్రకటించబడితే, తరువాతి పని దినమున అదే సమయానికి తెరువబడును.

మరింత సమాచారము కొరకు సంప్రదించవలసిన నెంబర్లు: జిల్లా మేనేజర్ : 7702003533, అసిస్టెంట్ మేనేజర్ : 9603232323, జిల్లా కార్యాలయము : 7702003565

సం/- శ్రీ పి.శ్రీనివాసులు, ఐ.ఎ.ఎస్., జాయింట్ కలెక్టర్ & వైస్ చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చిత్తూరు.

తిరుచ్చిపై ప్రసన్నుడి అభయం

పుత్తూరు రూరల్: అప్పలాయగుంటలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామివారు శనివారం తిరుచ్చిపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ముందుగా వేకువ జామున సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామిని, పట్టు పీతాంబరాలు, విశేష సర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ఊయలలో కొలువుదీర్చారు. భక్తి కీర్తనల నడుమ శ్రీవారి ఊంజల్ సేవ కనుల పండుగగా జరిగింది. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారు ఉభయ దేవేరులతో కలిసి తిరుచ్చి వాహనంపై కొలువుదీరారు. మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో విహరించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ అర్చకుడు రమణాచార్యులు, అధికారి శివకుమార్ పర్యవేక్షించారు.

వరసిద్ధుని సేవలో సీఆర్‌డీఏ కమిషనర్

కాణిపాకం(యాదమరి):కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని విజయవాడ సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ సేవించుకున్నారు. శనివారం సాయంత్రం ఆయన కుటుంబ సమేతంగా విచ్చేయగా ఆలయ ఈఓ వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేదపండితులు ఆశీర్వచనంతోపాటు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు పాల్గొన్నారు.

పసికందు మృతిపై ఫిర్యాదు

చిత్తూరు రూరల్: నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ పసికందు మృతి చెందడంపై బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనలో బాధిత తల్లిదండ్రుల కథనం మేరకు.. స్థానిక ఖాదర్‌మీనాన్ వీధికి చెందిన సర్దామ్ భార్య రోష్నీ జూలైలో మగబిడ్డకు జన్మనిచ్చింది. కొన్ని రోజుల తర్వాత శిశువు గొంతు కింద చిన్న గడ్డ ఏర్పడింది. దీంతో బిడ్డను చిత్తూరు జిల్లా ఆస్పత్రికి తీసుకొచ్చి అడ్మిట్ చేశారు. డాక్టర్ సూచనతో సిబ్బంది యాంటీబయోటిక్ ఇంజెక్షన్ వేశారు. దీంతో బిడ్డ శరీరం కట్టిబారిపోయింది. వైద్యులు పరిశీలించి సీఎంసీ లేదా స్విమ్స్ తీసుకెళ్లాలని సూచించారు. బిడ్డను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స తీసుకుంటూ బిడ్డ మృతి చెందింది. దీనిపై బాధితులు ఫిర్యాదు చేయగా కలెక్టర్ విచారణకు ఆదేశించారు.

అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

తిరుపతి క్రైం: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఐదుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను సూళ్లూరుపేట పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఓ గుర్తుతెలియని వాహనంలో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. సూళ్లూరుపేట సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తన సిబ్బందితో దాడిచేయగా వివిధ జిల్లాలకు చెందిన ఐదుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు దొరికారని తెలిపారు. వీరి నుంచి పది ప్యాకెట్లు (20 కేజీల గంజాయి), ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏ-1 ముద్దాయి జలాలుద్దీన్ పై ఆంధ్రలో రెండు కేసులు, కేరళ, తమిళనాడులో కూడా కేసులు ఉన్నాయన్నారు. రెండో ముద్దాయి గోవింద్, రాజగోపాల్, రవికుమార్ నర్సీపట్నం, అనకాపల్లి మారుమూల ప్రాంతాల్లో ఆర్‌ఎంపీ డాక్టర్లుగా చెలామణి అవుతున్నారని తెలిపారు. జలాలుద్దీన్‌తో కలిసి వీళ్లంతా ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. వీరందరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇండియన్ బ్యాంక్

జోనల్ ఆఫీస్, కెల్ల్ స్టైడ్, కెటి రోడ్డు, తిరుపతి
ఫోన్ : 0877-2500030 to 56

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలపై ఋణము తీసుకుని ... తేది.22-08-2023 (మంగళవారం) మధ్యాహ్నం గం.12.00 లకు ఖాతాదారులు ఋణం పొందిన బ్యాంక్ శాఖ ఆవరణములో బహిరంగ వేలం వేసి మా బాకీని చెల్లించుకొందుమని, ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. షరతులు : 1) నోటీసు చేరనివారు దీని ఆఖరు నోటీసుగా భావించవలెను. 2) ... 3) ఈ ప్రకటన ఖర్చు ఋణగ్రహీతలే భరించవలెను. 4) ఈ క్రింది ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియపర్చినట్లుగా భావించవలెను. 5) వేలంలో పాల్గొనువారు రూ.10,000/-లు ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. వేలము పాడిన వెంటనే పూర్తిగా సొమ్ము చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు.

క్ర. సం.	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు	ఋణం మంజూరు చేసిన తేది	మంజూరు చేసిన ఋణం
		అవిలాల బ్రాంచ్		
1	6879230656	ఎం సరిత	20-05-2020	20,000
2	6957232651	ఎం సరిత	22-02-2021	42,000
3	6900262516	డి ఎం వేణు	16-07-2020	36,000
		బి.కొత్తకోట బ్రాంచ్		
4	6878941460	సి విజయ భాస్కర రెడ్డి	11-05-2020	50,000
5	6878943194	సి విజయభాస్కర రెడ్డి	11-05-2020	22,000
		బైరెడ్డిపల్లి బ్రాంచ్		
6	6972760278	సి మారుపల్లప్ప	20-01-2021	65,000
7	6959955781	టి సతీష్ కుమార్	21-10-2020	60,000
8	6950691763	టి లోకేష్	21-11-2020	70,000
9	6941115339	టి కృష్ణప్ప	25-10-2020	1,00,000
10	6999304699	ఎస్ రేవతి	17-03-2021	30,000
		బంగారుపాళెం బ్రాంచ్		
11	6932889270	కె శరత్ బాబు	07-10-2020	50,000
12	6921457501	కె శరత్ బాబు	09-09-2020	60,000
		చౌడేపల్లి బ్రాంచ్		
13	6960791150	టి శ్రీనివాసులు	06-02-2021	34,000
		దిగువమాగం బ్రాంచ్		
14	6852625615	బి నాగరాజ నాయుడు	24-01-2020	36,000
15	6934063976	ఎస్ లోకేశ్వర్	09-10-2020	68,000
16	7011886728	వై తులసి	15-04-2021	64,000
		కాణిపాకం బ్రాంచ్		
17	6917576719	ఎస్ వెంకట సుబ్బయ్య	02-09-2020	46,000
		కపిలతీర్థం రోడ్ బ్రాంచ్		
18	6845551218	ఎ లక్ష్మి	30-12-2019	1,50,000
19	6918020872	ఓ హరి	29-08-2020	63,000
		కొంగారెడ్డిపల్లి బ్రాంచ్		
20	6891815380	బి కుమార్	20-06-2020	70,000
		కుప్పం బ్రాంచ్		
21	6897813453	ఆర్.శరత్ చంద్రబాబు	08-07-2020	30,000
22	7100004160	శాంతమ్మ జి	14-10-2021	47,000
23	7074565012	ఎం బాలాజీ, తండ్రి : టి.మురుగేష్	02-09-2021	44,000
24	6921971767	ఓ గాయత్రి	10-09-2020	78,000
		మదనపల్లి బ్రాంచ్		
25	6958182195	ఎం శైలజ	15-10-2020	46,000
26	6957576549	ఎం శైలజ	19-10-2020	66,000
27	6957665254	ఎం శైలజ	19-10-2020	34,000
		మైక్రోశాట్ - తిరుపతి బ్రాంచ్		
28	7135109471	పసిరెడ్డి ఇంద్రాణి	21-12-2021	1,72,000
29	7116774372	పసిరెడ్డి ఇంద్రాణి	17-11-2021	2,00,000
30	7224201206	జి.రాజేశ్వరి	07-06-2022	1,00,000
31	7210514444	షేక్ సాబీరా	19-05-2022	32,000
		ములకల చెరువు బ్రాంచ్		
32	7084811477	బోగాని రమణప్ప	30-06-2021	85,000
33	6893986041	పాలెం వెంకటరమణప్ప	26-06-2020	88,000
34	6962535337	ఎం రెడ్డి శేఖర్	21-12-2020	93,000
35	6907622505	ఎం రెడ్డి శేఖర్	07-08-2020	80,000
		పలమనేరు బ్రాంచ్		
36	7071884766	ఆర్ రాజశేఖర్	27-08-2021	1,40,000
37	7071902256	ఆర్ రాజశేఖర్	27-06-2021	1,50,000
38	7071887861	ఆర్ రాజశేఖర్	27-08-2021	1,79,000
39	7071887514	ఆర్ రాజశేఖర్	27-08-2021	93,000
		రాయల్‌పేట బ్రాంచ్		
40	7071449963	ఎస్ షంషాద్‌బీ	27-06-2021	56,000
41	7261604604	పి లక్ష్మమ్మ	07-12-2022	30,000
42	6918189451	జి వెంకటాచలం	03-09-2020	1,50,000
		సిద్ధేశ్వరకొండ బ్రాంచ్		
43	7135819324	ఎస్ వెంకటాచలం	22-12-2021	41,000
		సదుం బ్రాంచ్		
44	6877999596	ఎస్ వెంకట ముని సల్ల	01-02-2021	1,50,000
45	6964368201	డి వెంకటరమణ	24-12-2020	90,000
		తంబళ్ళపల్లి బ్రాంచ్		
46	6992501695	బోనాసి కొండప్ప	03-03-2021	36,000
		తిరుచానూరు బ్రాంచ్		
47	6945786729	పి కృష్ణయ్య	17-11-2020	37,000
48	7303867209	కె ప్రసన్న కుమార్	26-09-2022	1,46,000
49	7303755405	కంబదూరు ప్రసన్న కుమార్	26-09-2022	1,46,000
50	7226175555	కంబదూరు ప్రసన్న కుమార్	08-06-2022	1,26,000
		తిరుమల బ్రాంచ్		
51	6914461562	టి వి మధు శేఖర్	26-08-2020	1,33,000
		వాయల్పాడు బ్రాంచ్		
52	7088788889	సుబ్బారెడ్డిగారి శివరామిరెడ్డి	28-06-2021	34,000
53	6876484521	పోటిరెడ్డిగారి చంద్రారెడ్డి	18-05-2020	2,75,000
54	6909545549	బొక్కసం రెడ్డెప్ప	13-08-2020	5,06,000
55	6909552081	బొక్కసం రెడ్డెప్ప	13-08-2020	2,01,000
56	6909508689	వి కిరణ్ కుమార్	13-08-2020	2,01,000
57	6909534187	వి కిషన్	13-08-2020	2,76,000
		విద్యానగర్ కాలనీ, తిరుపతి బ్రాంచ్		
58	6914068857	కొమ్మల భువనేశ్వరి	25-08-2020	67,000

తేది : 11.08.2023
ప్రదేశం : తిరుపతి
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, తిరుపతి